

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విద్యుత్ శాఖలో మరమ్మతుల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎలక్ట్రికల్ ఇఇ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. గోకవరం బస్టాండ్ ఏరియా, షేమ్యయ మెట్ట, మున్సిపల్ ఆఫీస్ ఏరియా, కృష్ణానగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. సుబ్బారావునగర్ విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీ, 5 సెంటర్ బస్టాండ్, కోరుకొండ రోడ్, రాజా థియేటర్, క్వారీ సెంటర్ ఏరియా, టివి.రోడ్ ఏరియా, కొంతమూరు ఏరియా భవానీపురం ఏరియా, రామదాస్‌పేట ఏరియా, పనసచెట్టు సెంటర్, సంజీవ్‌నగర్ ఏరియాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం : మంత్రి వనిత

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రాష్ట్రంలో మూడేళ్ల పాలనలో గ్రామ వాలంటీర్ల ద్వారా అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ అందించినట్టు హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణం 23వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కుల మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులకు మూడేళ్లుగా అమలు చేసిన పథకాల గురించి అడిగి, ప్రభుత్వం పేద నిరుపేదల సంక్షేమ పథకాలు వివరాలు ప్రజలకు వివరించారు. పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా, రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలపట్టాలు ఇచ్చి, వారి ఇష్టం మేరకు ఇళ్లు కట్టించి ఇస్తున్నట్టు చెప్పారు. అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. గ్రామ, వార్డు, వాలంటీర్లు, ప్రజలకు, ప్రభుత్వానికి


ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి వనిత

ప్రజాశక్తి-కడియం, గోకవరం

మండలంలోని మురమండ గ్రామంలో సచివాలయం 1, 2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిన వారందరికీ ధ్రువపత్రాలు అందజేశారు. రాని వారి వివరాలను సంబంధిత వాలంటీర్, సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్నాళ్ల నుంచో ఉన్న సమస్య రహదారి మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మెలిమి మంగ గంగరాజు, దీన్ దయాళ్, డైరెక్టర్ కొత్తపల్లి రాము, వీవర్స్ సొసైటీ చైర్మన్ ఎర్రా సత్యనారాయణ, కన్వీనర్లు కొప్పాక రమణ, బిల్లకుర్తి గంగాచలం, పైడిమల సత్య కుమారి, వెంపటి గంగారావు, పల్లి హేమలత, బీరక మహేష్, సాప్ డైరెక్టర్ నాగేంద్ర, వ్యవసాయ కమిటీ సభ్యులు ఈలి గోపాలం, ఎంపిటిసి ఊటుకూరి శైలజ, ఎంపిడిఒ రత్నకుమారి పాల్గొన్నారు.

గోకవరం మండల కేంద్రంలోని సచివాలయం 1, 2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకున్న సమస్యలు ఏమైనా ఉంటే తెలియపరచాలని కోరగా ప్రజలందరూ డ్రైనేజీ సమస్య తాగునీటి సమస్య గురించి ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకురాగా జలజీవన్ మిషన్‌లో ఇంటింటికీ కుళాయి పథకంలో గోకవరం గ్రామానికి రూ.కోటి మంజూరైనట్టు తెలిపారు. ట్యాంక్ నిర్మాణం అవగానే తాగునీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్య ప్రధానంగా ఉన్న రెండు ఏరియాల్లో రూ.8 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మించడానికి శంకుస్థాపన చేశారు.

వారధిగా నిలవాలని, అర్హులకు అన్ని సంక్షేమ పథకాలను అందజేయాలని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, కరోనా విపత్తు వచ్చి ఆదాయ వనరులు లేకపోయినా రుణ మాఫీ, సున్నా వడ్డీ పథకాలు, వైఎస్ఆర్ చేయూత, ఆసరా వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అమ్మఒడి, రుణ మాఫీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పేద ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్న కుమారి, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ పాల్గొన్నారు.


బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కేంద్ర బడ్జెట్‌లో నరేంద్రమోడీ ప్రభుత్వం సామాన్యులను విస్మరించిందని, టక్కుటమార విద్యలను ప్రదర్శిస్తూ మాటలతో మభ్య పెట్టిందని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ విమర్శించారు. 2023-24 సంవత్సరం కేంద్ర బడ్జెట్ ప్రతులను పార్టీ ఆధ్వర్యాన గురువారం శ్యామలా సెంటర్‌లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రజా బడ్జెట్ అని అభివర్ణిస్తూనే సంక్షేమానికి ఎడాపెడా కోతలు పెట్టారన్నారు. దేశం మాంద్యం ముంగిట నిలిచిందని, ధరలు మరింతగా పెరిగి సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేసే ప్రమాదం ఉందంటూ ఆర్థికసర్వే చేసిన హెచ్చరికనూ పెడచెవిన పెట్టారన్నారు. సామాన్యులకు, కష్టజీవులకు ఆలంబనగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి ఆహార సబ్సిడీ వరకు అన్నిటికీ నిధులు తగ్గించడాన్ని దుర్మార్గమని అన్నారు. ఉపాధిహామీ పథకంలో రూ.30 వేల కోట్లు, ఆహార సబ్సిడీ పథకంలో ఏకంగా రూ.90 వేల కోట్ల కేంద్రం కోత పెట్టిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేసే చర్య ఒక్కటంటే ఒక్కటీ కూడా బడ్జెట్‌లో ప్రస్తావనకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగం తీవ్రంగా ప్రబలుతున్న వేళ ఉద్యోగ, ఉపాధి కల్పన అంశాలనైనా కేంద్రం పట్టించుకుంటుందని ఆశించిన వారికి నిరాశే ఎదురయ్యిందని చెప్పారు. రాష్ట్రాలకు చేసే కేటాయింపుల్లోనూ కోతలు పెట్టి సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేసిందన్నారు. విద్య, వైద్య రంగాలకు గత బడ్జెట్‌లో జరిపిన అరకొర కేటాయింపులను కూడా ఖర్చు చేయలేదని సవరించిన బడ్జెట్ అంచనాలు తెలియచేస్తున్నాయన్నార. ఇది మోడీ సర్కార్ కార్పొరేట్ మిత్రుల బడ్జెట్ అని, యువతకు ఉద్యోగ కల్పనకు విజన్ లేదని, ధరల పెరుగుదలను నియంత్రించే ప్రణాళిక లేదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు మొండి చెయ్యి చూపించిన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం చేసినా జగన్ నోరు విప్పక పోవడాన్ని విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం జరిగితే జనసేన పవన్ కళ్యాణ్ బడ్జెట్‌ను సమర్థించడాన్ని తప్పుపట్టారు. రాజమహేంద్రవరం ఎంపీ బడ్జెట్‌పై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, నాయకులు టిఎస్.ప్రకాష్, ఎస్ఎస్.మూర్తి, సావిత్రి, పూర్ణిమరాజు, రాము, సుబ్రహ్మణ్యం, రాజా, ఉమా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 19 లక్షల ఇళ్లు మంజూరు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

నవరత్నాల పథకాల్లో భాగంగా రాష్ట్రంలో 19 లక్షల ఇళ్లు మంజూరయ్యాయని గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్, జివి.ప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని జగనన్న కాలనీ లేఔట్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టణాల్లో 16.8 లక్షలు, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 1.79 లక్షల ఇళ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 2.5 లక్షల ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మరో లక్ష ఇళ్లు స్లాబ్ దశకు వచ్చాయన్నారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా స్థలం ఇవ్వడమే కాక ఆ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక చేయూతతో పాటు ఇసుక, సిమెంట్, ఐరన్, నీటి వనరులు ఆయా లే అవుట్ వద్దనే గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పేదలందరికీ సొంతింటి కల సాకారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా చేయూతను ఇస్తున్నట్టు తెలిపారు. కొవ్వూరు అర్బన్‌లో 2,832 మందికి ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 204 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. ఈమ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ ఎం.శ్రీనివాసరావు, ఎఇలు డిఎస్. చాంబార్లీన్, కెఎస్.చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

నడిపల్లి లేఔట్‌లో సౌకర్యాలేవీ..

ప్రజాశక్తి-పెరవలి

నడిపల్లి గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో 140 మంది లబ్ధిదారులు పట్టాలిచ్చారు. లేఔట్‌లో సగం వరకే పూడ్చి వదిలేశారు. దీంతో లబ్ధిదారులు ఎటువంటి సౌకర్యాల్లేక నిర్మాణాలు చేపట్టలేకపోయారు. లబ్ధిదారులు కొంతకాలంగా అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని పలువు ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె ఇంట్లో ఉంటూ పట్టాలిచ్చినా స్థలాలు కేటాయించక, స్థలం కేటాయిస్తే నిర్మాణం చేయడానికి ఎదురు చూస్తున్నామన్నారు. గురువారం జగనన్న లేఅవుట్‌లో తుప్పలు, మొక్కలు తొలగించి లబ్ధిదారులకు స్థలాలు కేటాయిస్తామని అధికారులు నాయకులు తెలపడంతో లబ్ధిదారులు లేఅవుట్ వద్ద సైట్ మొత్తం పూడ్చి ఇవ్వాలని తెలపడంతో నిలుపుదల చేశారు.

వచ్చే ఏడాదికి అందుబాటులో వైద్య కళాశాల

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న వైద్య కళాశాల, బోధనాసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ మాధవీలత స్పష్టం చేశారు. ఆయా పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులకు భాధ్యత అప్పగించాలని సూచించారు. గురువారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. జిల్లా ఆసుపత్రి ద్వారా గర్భిణులకు అందించే సేవల సామర్థ్యం పెంచే క్రమంలో జిల్లాలోని వివిధ పిహెచ్‌సి, కమ్యూనిటీ ఆసుపత్రులు, సబ్ సెంటర్లవారీగా ముందస్తు సమాచారం అందుకుని, వారి ఆరోగ్య పరిస్థితిపై డేటా ఆధారంగా వైద్య సేవలు అందించాలన్నారు. తద్వారా మాతృ మరణాలను నివారించడం సాధ్యం అవుతుందన్నారు. ప్రతి నెలా జిల్లా ఆసుపత్రి సమన్వయ కమిటీ సమావేశం తప్పని సరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రజా ప్రతినిధులు నుంచి ఫిర్యాదులు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సమావేశాల సందర్భంగా గుర్తించిన సమస్యలు, సూచనలు కనుగుణంగా చర్యలు తీసుకోవడం సాధ్యం అవుతుందని మాధవీలత అన్నారు. జిల్లాలో ప్రసూతి వైద్య అధికారుల అవసరం ఉందని అధికారులు వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతుల నిర్వహణ ప్రారంభించనున్న దష్ట్యా వైద్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా లెక్చరర్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ముందస్తుగా పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో జిజిహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ రమేష్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వర రావు, ఇఇ కెవి.భాస్కర్ రెడ్డి, ఎస్ఇ పి.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఏ దశలో ఉన్న విద్యార్థులైనా ఈవ్ టీజింగ్ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కెవి.రమణ అన్నారు. మండలంలోని వేగేశ్వరపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈవ్ టీజింగ్, ఫ్యాక్టో చట్టాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా తోటి విద్యార్థుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా ఆపద వస్తే అండగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దిశ తదితర చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గోకవరం

ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2023 హ్యాండ్ బుక్, డైరీలను ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు గురువారం ఆవిష్కరించారు. వైఎస్.రాయుడు అధ్యక్షతన మండలంలోని రాజకీయ నాయకులు, మండలాధికారులకు డైరీలను అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మేరీకృప, హెచ్ఎస్ అశోక్ వర్ధన్, హెల్త్ అసిస్టెంట్‌లు పవన్, రమణ, నాగలక్ష్మి, సూర్యకాంతం, మున్ని పాల్గొన్నారు.

'నన్నయ'లో జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రాచీన తెలుగు సాహిత్యం చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దక్పథాలు అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సును గురువారం ప్రారంభించారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, భారతీయ భాషా సంస్థ మైసూరు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విసి ఆచార్య జివిఆర్.ప్రసాదరాజు, భారతీయ భాషా సంస్థ మైసూరు డైరెక్టర్ ఆచార్య శైలేంద్ర మోహన్, డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య సివి.శివరామకృష్ణ, ఆచార్య ఆర్‌విఎస్.సుందరం, ఆచార్య శలాక రఘునాథశర్మ, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు తోటకూర ప్రసాద్ హాజరయ్యారు. సభాధ్యక్షులుగా ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.టేకి, సంచాకులుగా ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కన్వీనర్‌గా డాక్టర్ తరపట్ల సత్యనారాయణ వ్యవహరించారు. ఈ సందర్భంగా విసి ప్రసాదరాజు మాట్లాడుతూ తెలుగు భాష అంటే తనకెంతో ఇష్టమని ఎక్కువగా తెలుగులో మాట్లాడటానికే ఇష్టపడతానని అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని చెప్పుకొనే మనము మన పిల్లలకు తెలుగు భాష, సాహిత్య మాధుర్యాలను తెలియజేయాలన్నారు. పురణాలలోని సంస్కృతిని, మంచితనాన్ని పిలలకు చెప్పాలన్నారు. మన ప్రాంతంలో విద్యాభివద్ధికి కృషి చేసిన మల్లాడి సత్యనాయకర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకుని సేవా దృక్పథాలను అలవర్చుకోవాలన్నారు. భాషపై పట్టు ఉంటేనే బాగా అర్థమవుతుందన్నారు. మూడు రోజుల సదస్సును నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భారతీయ భాషా సంస్థ మైసూరు డైరెక్టర్ ఆచార్య శైలేంద్ర మోహన్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని తెలిపారు. ఎంతో ప్రాచీన సంస్కృతి కలిగిన భారతదేశంలో తెలుగు భాషా, సాహిత్యాలకు విశిష్ట ప్రాధాన్యత ఉందని చెప్పారు. భారతీయ భాషా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గ్రంథాలను అనువదిస్తామని తెలిపారు. తెలుగు డిక్షనరీ, చారిత్రక గ్రంథాలను, సెమినార్లను నిర్వహిస్తూ సమాజ హితమైన సాహిత్య భాషాభివృద్ధికి కషి చేస్తామన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య సివి.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన తెలుగు సాహిత్యం, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథాలకు సంబంధించిన అనేక విషయాలను చర్చించారు. ఆయా భాషల్లో ఉన్న నిఘంటువుల్లోని విశేషాలను తెలిపారు. ఆచార్య ఆర్‌వి.ఎస్.సుందరం మాట్లాడుతూ మూడు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అద్భుతమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. గాథాసప్తసతి కాలం నుండే తెలుగులో జానపద పాటలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడారు.

విదేశీ విద్యా పథకానికి ఐదుగురు ఎంపిక

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జగనన్న విదేశీ విద్యా పథకం కోసం జిల్లాలో ఐదుగురు ఎంపికయ్యారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం వెలగపూడి నుంచి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో జగనన్న విదేశీ విద్యా పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ లకు చెందిన విద్యార్థుల దరఖాస్తులు స్క్రూటినీ అనంతరం జిల్లాలో ఎంపికైన అభ్యర్థుల వివరాలు, తదుపరి కార్యాచరణ ప్రణాళికపై ముఖ్య కార్యదర్శి ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. జిల్లాలో ఇద్దరు ఎస్‌సిలు, ఇద్దరు బిసిలు, ఒక ముస్లిం విద్యార్థులు ఈ పథకం కింద ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థి చెల్లించాల్సిన పూర్తి ఫీజులో రూ.50 లక్షల వరకు రీయింబర్స్‌మెంట్ మొత్తం నాలుగు వాయిదాల రూపంలో నేరుగా విద్యార్థి బ్యాంకు ఖాతాలకు పంపిస్తారని తెలిపారు. విదేశాల్లో టాప్ 200 విశ్వవిద్యాలయాల్లో అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి.జనార్ధనరావు, జిల్లా ట్రైబల్ సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, కలెక్టరేట్ ఎఒ జి.భీమారావు పాల్గొన్నారు.

మత్తుతో యువత భవితకు ముప్పు

ప్రజాశక్తి-నిడదవోలు

మత్తుతో యువత భవిష్యత్తు చిత్తవుతుందని పట్టణ ఎస్‌క్మి పి.నాగరాజు అన్నారు. పట్టణంలని ఎస్ఎఫ్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ కళాశాల దశలో విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని యువత దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా చిన్నతనం నుంచి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో జరిగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.విజయ్ శేఖర్, డి.వీర్రాజు, గంగాధర్ పాల్గొన్నారు.

భూ సర్వేపై జిల్లాలో ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రెవెన్యూ సంబంధ భూ రీ సర్వే కు చెందిన అర్జీల పరిష్కారం కోసం ఆర్‌డిఒల ద్వారా గత 20 రోజులుగా జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. గురువారం విజయవాడలోని ప్రధాన కార్యదర్శి క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి, స్పెషల్ సిఎస్ జి.సాయి ప్రసాద్, సిసిఎల్ఎ కమిషనర్ సిద్ధార్థ జైన్, కార్యదర్శి ఎండి. ఇంతియాజ్, తదితరులు వీడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. రీ సర్వే, భూ సేకరణ జాతీయ రహదారుల, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ సంబంధ స్పందన అర్జీలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలపై నిర్వహించిన సమావేశంలో డాక్టర్ కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ హాజరయ్యారు.

నేడు గ్రామాల్లో విద్యుత్ కోత

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రక్కిలంక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మరమ్మతుల కారణంగా పది రెవెన్యూ గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని పోచవరం, రాగోలపల్లి, గజ్జరం, పైడిమెట్ట, ప్రక్కిలంక, తాళ్లపూడి, కుకునూరు, తాడిపూడి, బల్లిపాడు, వేగేశ్వరపురంలో విద్యుత్ కోత కారణంగా ప్రజలు, రైతులు సహకరించాలని ఎఇ సిహెచ్.వెంకట్రావు కోరారు.

కనీస మర్యాద లేదని ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న తనకు ప్రజాప్రతినిధులు, అధికారులు కనీస మర్యాద ఎందుకు ఇవ్వడం లేదని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ప్రశ్నించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమావేశం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యక్షురాలిగా ఉన్న తనకు కనీస మర్యాద ఇవ్వకపోవడానికి తాను మహిళ కావడమా, బిసిని కావడమా అని ప్రశ్నించారు. సమావేశానికి హాజరుకాని నాలుగు శాఖల అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు ఎంపిడిఒ హెచ్చరించారు.

కార్టూ'నిజం'



భూ రికార్డుల భద్రతకు డ్రోన్ సర్వే దోహం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

భవిష్యత్తులో భూ రికార్డులను తారుమారు చేయకుండా భూముల డ్రోన్ రి సర్వే ఎంతగానో తోడ్పడుతోందని మండల సర్వేయర్ వి.నాగేంద్రబాబు అన్నారు. గురువారం జగనన్న సమగ్ర భూ సర్వేలో భాగంగా మండలంలోని చివటం, పాలంగి గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో సర్వే నిర్వహించారు. ఈ పథకం ద్వారా, భూమి డిజిటల్ రికార్డులను నిల్వ చేయడానికి, సమగ్ర రీ సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రీ సర్వే మండల డిటి, మొబైల్ మెజిస్ట్రేట్ ఎన్.విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ భూ సర్వే రైతులకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు. భవిష్యత్తులో భూ రికార్డులను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. సర్వే పూర్తయిన తర్వాత భూయజమానికి క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ టైటిల్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చివటం ఎంపిటిసి వేముల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు కొటారు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కుడప రమేష్, పంచాయతీ కార్యదర్శి కె.కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది, పాలంగిలో సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుజన యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిడదవోలు పట్టణంలో నేడు జరగనున్న బహుజన రాజ్యాధికార చైతన్య యాత్రకు పెద్ద సంఖ్యలో జనులు హాజరు కావాలని బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ వెన్నపు సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం ఉండ్రాజవరంలో పార్టీ మండల అధ్యక్షులు డొల్ల జాషువా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి మహాలక్ష్ముడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం బిఎస్‌పి చైతన్య యాత్ర చేట్టిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం మైనార్టీలందరూ ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురజ రాము, డి.చిట్టిబాబు, మంగం మోహన్ బాబు, పోలిమాటి సందీప్, ధార తాతారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పిఎంసి చైర్మన్ కణితి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జెడ్‌పిటిసి దాసరి శ్రీరంగ, సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, ఎంపిపి సుంకర శ్రీవల్లి, వరసాల కుమారి, నాయకులు వరసాల ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల అభివద్ధికి అధిక నిధులు తమ ప్రభుత్వం ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరాల శెట్టి నరసయ్య, మందపాటి సతీష్, విద్యా కమిటీ సభ్యుడు మద్దాల లక్షణరావు, షేక్ కరీమున్నీసా పాల్గొన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పరమహంస యోగానంద నేత్రాలయ ఆధ్వర్యాన శుక్రవారం ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. వేలివెన్ను అయ్యప్ప దీక్షా మందిరం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు ఇవ్వనున్నట్లు, ఆపరేషన్లు అవసరమైతే చేస్తారని చెప్పారు.

శివరాత్రి స్నానపు ఘాట్ల పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మహాశివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో యాత్రికులు ఇబ్బంది పడకుండా వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలని నగర పాలక సంస్థ సిబ్బందికి సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవాని సూచించారు. మహాశివరాత్రి నేపథ్యంలో స్థానిక చింతాలమ్మ ఘాట్, తదితర ఘాట్లను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్థానిక టిడిపి నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ భవాని మాట్లాడుతూ మహా శివరాత్రికి గోదావరి స్నానాలు ఆచరించేందుకు వేల సంఖ్యలో రాజమండ్రిలోని స్నానపు ఘాట్లకు వస్తారని, అందువల్ల ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఘాట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం ఉంటే తొలగించాలని, దుస్తులు మార్చుకునేందుకు షెడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. వారి వెంట మజ్జి రాంబాబు,కొయ్యల రమణ, బుడ్డిగ గోపాలకష్ణ, బుడ్డిగ రవి, సింహా నాగమణి, చుక్కా నూకరాజు, పులి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు ర్యాక్‌ల అందజేత

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని ఊనగట్ల గ్రామానికి చెందిన నందిగం వెంకట్రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కలగర సురేంద్ర రూ.8 వేల విలువైన నాలుగు ఐరన్ రాక్‌లను అందజేసినట్టు పాఠశాల హెచ్‌ఎం టిఎస్.రామానుజం తెలిపారు. ఈ సందర్భంగా సురేష్‌ను అభివృద్ధి కమిటీ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ మడిపల్లి శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

ఆటోను బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- ధవళేశ్వరం

ఆటోను బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు వివరాలివి.. ధవళేశ్వరం ప్రధాన రహదారి సాయిబాబా గుడి వద్ద గురువారం మధ్యాహ్నం ఆటోను బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు తెలియాల్సి ఉంది.

ట్రాక్టర్ ఢీకొని మహిళ..

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలివి.. ఎన్.కొత్తపల్లి పంచాయతీ గరువుపేటకు చెందిన గోసంగి దమయంతి గురువారం కొట్టు దగ్గరికి వెళ్లి వస్తోంది. ఈ సమయంలో ఆమెను ట్రాక్టర్ ఢీకొనడంతో మృతి చెందింది.దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పురుగుమందు తాగిన వ్యక్తి మరణం

ప్రజాశక్తి-గోపాలపురం

కూల్ డ్రింక్ అనుకొని పురుగుమందు తాగిన యువకుడి కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివి.. చే్రబోలు రాజేష్ దుర్గాప్రసాద్‌ది గంగోలు గ్రామ శివారు యర్రవరం గ్రామం. అతని తల్లిదండ్రులు పొలం పనుల నిమిత్తం పురుగు మందు డబ్బా ఇంట్లో పెట్టారు. అయితే దుర్గా ప్రసాద్ బుద్ధి మాంద్యంతో తెలియని పరిస్థితిలో డ్రింక్ అనుకుని పురుగుమందు తాగాడు. అతనిని మెరుగైన వైద్యం కోసం రాజ మహేంద్రవరం, అక్కడ నుంచి కాకి నాడ రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొం దుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యా దు మేరకుస్టేషన్ రైటర్ దుర్గారావు కేసు నమోదు చేశారు.

దంపతులపై దాడి.. సెల్ ఫోన్ చోరీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

బైక్‌పై వెళుతున్న దంపతులపై ఇద్దరు దుండగులు దాడిచేసి సెల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. కోరుకొండ ఎస్ఐ శారదా సురేష్ తెలిపిన వివరాలివి.. బుధవారం కాపవరానికి చెందిన బెల్లపు డేవిడ్ రాజు, మేరీవిజయ దంపతులు కోలమూరులోని బంధువులు ఇంటికి వెళ్ళారు. వారు సాయంత్రం తిరిగి కాపవరం వస్తుండగా గాడాల గ్రామశివారు నిడిగట్ల జంక్షన్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వీరిపై దాడిచేసి డేవిడ్ రాజు వద్ద నుంచి సెల్ ఫోను చోరీ చేయడమే కాకుండా మేరీ విజయ మెడలోని బంగారు గొలుసు చోరీకి విఫలయత్నం చేసి పరారయ్యారు. ఈ క్రమంలో కిందపడి పోవడంతో మేరీవిజయకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు డేవిడ్ రాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేశారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-కొత్తపేట

వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలివి. వాడపాలెం ఓల్డ్ మార్కెట్ వీధికి చెందిన దూలం సొలోమోను రాజు భార్య వెంకటేశ్వరి 20ఏళ్లగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. బుధవారం రాత్రి తల్లి టివి చూస్తుండగా తన కుమార్తె వెంకటేశ్వరి గదిలోకి వెళ్లి ఎంతసేపటకీ రాలేదు. వెంకటేశ్వరి గదిలోకి వెళ్లి చూడగా ఫ్యానుకు ఉరు వేసుకుంది. ఆమెను కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి వివాహిత చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. దీనిపై మృతురాలి కుమారుడు దూలం గణేష్ సాయి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రేమించి మోసం..

ప్రజాశక్తి-గోపాలపురం

యువతిని మోసగించి ఒక యువకుడు పరారైనట్లు, ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ కె. శోభనాద్రి తెలిపారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాలివి.. సగ్గొండ గ్రామపంచాయతీ గోపవరానికి చెందిన ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థినిని ఏడాది క్రితం నుంచి అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. యువతి గర్భం దాల్చడంతో ఆమెను గౌరీపట్నం గుడిలోకి తీసుకువెళ్లి వివాహం చేసుకున్నాడు. తర్వాత ఆమెను ఆ ఇంటి వద్ద వదిలి పరారయ్యాడు. కేసును కొవ్వూరు డిఎస్‌పి పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

పంటనష్టంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

కూనవరానికి చెందిన ఊట సత్యనారాయణ కాటవరంలో పది ఎకరాల మొక్కజొన్న వ్యవసాయం చేస్తున్నారు. పది ఎక రాల మొక్కజొన్న పంటనష్టం చేశారని గురువారం సీతానగరం స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సత్యనారాయణ పొలంలో రూ.4లక్షల విలువ చేసే పంటను కూనవరానికి చెందిన అడపా వెంకటేశ్వరరావు, అడపా దుర్గా ప్రసాద్ కలసి నామవరానికి చెందిన చుండుల చిన్నోడు నుంచి రూ.10 వేలు తీసుకుని గొర్రెలతో పొలం మొత్తం మేపి పంటనష్టం చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

విధులకు ఆటంకంపై కేసు

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తపట్నం నుంచి రాజ మహేంద్రవరం వెళుతున్న బస్సును అడ్డగించిన యువకునిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. బస్సును బొబ్బిల్లంక సెంటర్లో పి.హేమంత్ కుమార్ అడ్డగించి 45 నిమిషాలు బస్సు కదలకుండా ప్రయాణికులను, సిబ్బందిని ఇబ్బందులు గురిచేశాడని కండక్టర్ వీర వెంకట సత్యనారాయణ సీతానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు.

విచారణకు వచ్చిన వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - సీతానగరం

విచారణ నిమిత్తం బుధవారం పోలీస్ స్టేషన్ కి వచ్చిన వ్యక్తి పై 50 మంది దాడి చేశారు. రఘుదేవపురంలో కోట శ్రీనివాస్ బట్టల దుకాణంలో ఫోన్ పే విషయంలో చొక్కాలు పట్టుకుని తోసుకున్న ఘటనలో శ్రీనివాస్ కసిరెడ్డి రాజు, కొత్తపల్లి వీరబాబు పై సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణకు హాజరైన కొత్తపల్లి వీరబాబు పై పోలీస్ స్టేషన్ వద్ద కోట శ్రీనివాస్ వర్గీయులు 50 మంది దాడి చేసి కొట్టారు. శరీరంపై దుస్తులు లేకుండా చేసి గాయాలు కావడంతో వీరబాబును రాజ మహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అటవీశాఖ అధికారులు

చిత్తడి నేలలను నాశనం చేయవద్దు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అభివృద్ధి పేరుతో చిత్తడి నేలలను నాశనం చేస్తూ పర్యావరణానికి హాని చేయవద్దని పర్యావరణవేత్త మత్యుంజయరావు అన్నారు. ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కోరంగి అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రంలో చిత్తడి నేలల సంరక్షణపై నిర్వహించిన అవగాహన సదస్సులో పర్యావరణ వేత్త మత్యుంజయరావు విద్యార్థులకు అవగాహన కలిగించారు. రాష్ట్రంలోని కొల్లేరు సరస్సు, కోరంగి అభయారణ్యం ఒరిస్సాలోని పులికాట్ సరస్సు వంటి పర్యావరణ ప్రాంతాలు జీవవైవిధ్యానికి అనుకూలమైన ప్రదేశాలన్నారు. అటువంటి ప్రదేశాలను అభివృద్ధి పేరుతో రొయ్యల చెరువులుగా తవ్వి నాశనం చేస్తున్నారని దీనివల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందని మత్యుంజయ రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్తడి నేలల సంరక్షణపై క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ రాయుడు సునీత, జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, జిల్లా అటవీ శాఖాధికారి కెవి.రాజు బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, కోరంగి ఎంపిటిసిలు పోతుల రత్నకుమారి, పెద్ద పోసియ్య, ఉప సర్పంచ్ కామాడి భైరవమూర్తి, ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్ సిబ్బంది మహేష్ , నాగార్జున, విష్ణు, పలు పాఠశాలలకు చెందిన 200మంది విద్యార్థులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి- రౌతులపూడి

ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ కోరారు. రౌతులపూడిలో సచివాలయ కన్వీనర్లు. వాలంటీర్లు, గృహ సారధులతో గురువారం సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎంఎల్ఎ పర్వత మాట్లాడారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల అభివద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా రన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజవర్గంలో వైసీపీ గెలుపుకు ఇప్పటినుంచే కషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ పరిశీలకులు కుడిపూడి భరత్ జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి వైసిపి మండల అధ్యక్షులు శ్రీను వైస్ ఎంపీపీ లు వాసిరెడ్డి భాస్కర్ బాబు. సూరెడ్డి తిరుమలరాయిలు. మండల పరిషత్ కో ఆప్షన్ నెంబర్ చింతకాయల వీర వెంకట సత్యనారాయణ ఉన్నారు.

పలువురికి వరుపుల రాజా పరామర్శ

ప్రజాశక్తి -రౌతులపూడి


క్వారీ ప్రమాదంల మృతుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న వరుపుల

మండలంలోని గంగవరం. శృంగవరం. ఎస్ పైడిపాల గ్రామాలలో ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల రాజా గురువారం పర్యటించారు గంగవరంలో మాజీ సర్పంచ్ సూరిబాబును కలిసి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు అనంతరం రాజవరం గ్రామ శివారు ట్రాక్టర్ ప్రమాదంలో గాయాలు పాలైన కుటుంబాలను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ పైడిపాల గ్రామ శివారు క్వారీ ప్రమా దంలో మృతి చెందిన దంపతుల నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. మాజీ ఎంపీపీ భాస్కర్ బాబు కాకినాడ పార్లమెంట్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఫైల్ సాంబశివరావు. పార్టీ మండల అధ్యక్షుడు గంట గోపి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు జేయు నిమిత్తం ఈనెల 3వ తేదీన శుక్రవారం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ క్రింది తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు కాకినాడ విద్యుత్ శాఖ ఎఇ. ఎజి. ప్రసాద్ గురువారం తెలిపారు. రామారావు పేట, ప్రకాశం వీధ 31 రైల్వేస్టేషన్ ఏరియా, శేషసాయి వీధి, వెటర్నరీ హాస్పటల్ రోడ్డు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. అంతరాయానికి నగర ప్రజలు సహకరించవల్సిందిగా ఎఇ ప్రసాద్ తెలిపారు.

11న 9వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 9వ తరగతిలో ఖాళీల భర్తీకి ఈనెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్టు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి తెలిపారు.ఆరోజు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1: 45 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి పెద్దాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయ, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల,శ్రీ విద్యానిధి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మూడు కేంద్రాల్లో మాత్రమే ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్షా సమయా నికి అరగంట ముందు తమకు కేటాయించిన కేంద్రాలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు నవోదయ వెబ్సైట్ నుండి అడ్మిట్ కార్డులు డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఇతర వివరాలకు 9849778512, 9441829056 నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చున్నారు.



బోదవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

10 న జాతీయ బోద నివారణ దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 10 తేదీన నిర్వహించే జాతీయ బోద నివారణ దినోత్సవం సంద ర్భంగా 9వ తేదీన పెద్దాపురం పట్టణంలో బోద వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్థానిక బోద నివారణ కేంద్రం ఇంచార్జ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కె. వీరబాబు అన్నారు. 10న ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, హెల్త్ వాలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే ఈ మాత్రలను వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యాధిగ్రస్తులకు ఈ కేంద్రంలో ప్రతి గురువారం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.


సత్తిబాబు చిత్రపటం వద్ద సంతాపం తెలుపుతున్న దాట్ల సుబ్బరాజు

పిల్లి సత్తిబాబుకు దాట్ల పరామర్శ

ప్రజాశక్తి- తాళ్లరేవు

పుత్రికా శోకంతో బాధపడుతున్న తాళ్లరేవు మండలం నీలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బి.సి. సాధికార సమితి సభ్యులు పిల్లి సత్తిబాబు ను మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు గురువారం పరామర్శించారు. పిల్లి సత్తిబాబు కుమార్తె శ్రావణి అనారోగ్యం రీత్యా బుధవారం ఉదయం మృతిచెందింది. వారి కుటుంబ సభ్యులను ముమ్మిడివరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, రాష్ట్ర యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పొన్నమండ రామలక్ష్మి, మందాల గంగ సూర్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, పిల్లి నాగరాజు, దంగేటి సూరిబాబు, వస్కా రెడ్డి, వీరబాబు, దండు రాజు, రాయుడు సింహచలం పరామర్శించారు.

వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి -కరప

జగన్ పాలనలో గ్రామీణ ప్రాంతాలలో అభివద్ధి శూన్యమని, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి అన్నారు. గొర్రిపూడిలో గురువారం ఆమె టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తిలో కలిసి ఇంటింటికి మీ అనంతలక్ష్మితో పాటు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో (ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుల్లిపల్లి శ్రీనివాసరావు, గండి వెంకటేశ్వరరావు, ఓలేటి సూర్యనారాయణ, యనమదల వెంకటలక్ష్మి వై.సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రదాత.. మార్గదర్శి నాయకర్

ప్రజాశక్తి - కాకినాడ


బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులు, విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, హెచ్ఎంలు

స్థానిక జగన్నాధపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మహాదాత శ్రీ మల్లాడి సత్యలింగం నాయకర్ 108వ వర్ధంతి ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మహా దాతకు సాంస్కృతిక నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ వంశ పారంపర్య ధర్మకర్త, ఛైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్ మాట్లాడుతూ సత్యలింగనాయకర్ అడుగు జాడలలో అందరూ నడవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చారిటీస్ కార్యనిర్వహణాధికారి, కరస్పాండెంట్ పి.బాబూరావు మాట్లాడుతూ నాయకర్ ఆశయాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నత్య ప్రదర్శనలు, నాటికలు, సాంప్ర దాయ నాట్యాలు, జానపద నత్య ప్రదర్శనలు, కేరళ సంప్రదాయ నత్యం, కాంతారా నత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో 23 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మీసాల శ్రీదేవీ దుర్గా ప్రసాద్, 22 డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎమ్.జి.కె కిషోర్ కుమార్, నాయకర్ వంశీకులు మల్లాడి చంద్రకుమారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.అమరేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయ కుమారి, హెచ్ఎంలు ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం, బి.గంగాధరరావు, కేసరి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - సామర్లకోట


ఉత్సవాల గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప, ఆలయ కమిటీ సభ్యులు

పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ ఆర్‌డిఒ బివి రమణలు పిలుపునిచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం ఆలయంలో కాకినాడ ఆర్‌డిఒ రమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి ఒక్కరోజే సుమారు లక్ష మంది యాత్రికుల రద్దీకి తగ్గట్టుగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల అధికారుల సహాయ సహకారాలతో దేవదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఒ రమణ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఉత్సవాలకు దేవదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లన్నారు. జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతల పాటి అప్పలకొండ, భక్త సంఘం నాయకులు బిక్కిన సాయి తదితరులు మాట్లాడుతూ పరిశుభ్రమైన జలాలు శివరాత్రి పర్వ పర్వదినాల్లో ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దర్శనానికి వెళ్లే క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా జాగ్రత్త పడాలని, యాత్రికుల తక్షణమే వైద్య సేవలందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కాగా 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాల్లో 16న కళ్యాణ పూజలు, 18న తెల్లవారు జాము నుంచి దర్శన కార్యక్రమాలు, 19న రథోత్సవం, 21న శ్రీ పుష్పయాగం జరుగుతాయని ఆలయ పండితులు, ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావులు వివరించారు. సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మన్ మట్టపల్లి రమేష్ బాబు, ధర్మకర్తలు యండమూరి సుబ్బారావు, నేతల వెంకట లక్ష్మి, సుంకవిల్లి బాపి, కౌన్సిలర్లు యార్లగడ్డ జగదీష్, సేపేని సురేష్, జట్లా మోహన్, నేతల హరిబాబు, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, బడుగు శ్రీకాంత్, అందుగుల జార్జి చక్రవర్తి, పడాల వీరభద్రరావు, గొల్తి సత్యనారాయణ, కాళ్ళ రవీంద్ర, సీఐ కె దుర్గాప్రసాద్ ఎలక్ట్రికల్ ఏఈ రమేష్ డిప్యూటీ తహశీల్దార్ ఆర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఇన్చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు విఆర్ఒ మురళి తదితరులు పాల్గొని ఉత్సవాల ఏర్పాట్లపై పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికలను ఎమ్మెల్యే, ఆర్డీవోలు ఆవిష్కరించారు.


సమావేశంలో పాల్గొన్న సభ్యులు

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నేరం

ప్రజాశక్తి - పెద్దాపురం

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు పాల్పడే లేబరేటరీలపై చర్యలు తీసుకుంటా మని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి.సరిత హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నివారణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏ లేబరేటరీ వాళ్ళయినా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు పాల్పడితే అటువంటి సంస్థలపై చర్యలు తప్పమన్నారు. ఈ అంశాలపై సభ్యులందరూ ఎక్కడా ఇటువంటివి జరగకుండా చూడాలన్నారు. సమావేశంలో డాక్టర్ సత్యవాణి,డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మౌనిక, న్యాయవాదులు కందుల వెంకటచలం, సత్య రవికుమార్ పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, మాచవరం గ్రామానికి చెందిన యర్రాప్రగడ రామారావు, తండ్రి: సీతారామయ్యకు చెందిన ఒరిజినల్ దస్తావేజులు కనబడుటలేదు. మిగిలిన డ్యాకుమెంట్లతో కలిపి పెట్టిన డాక్యుమెంట్ నెంబరు 28/2004 ఎంత వెతికిన కనబడుటలేదు. ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 28/2004లో అంబాజీపేట సబ్ రిజిస్టర్ వారు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయబడినది. కావున నాకు సంబంధించిన ఈ దస్తావేజులు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

యర్రాప్రగడ రామారావు
తండ్రి: సీతారామయ్య, మాచవరం గ్రామం,
అంబాజీపేట మండలం
డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 9553792289

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No. 136/2021
E.P.No. 20/2021
O.S.No. 187/2016

బిట్వీన్:
యునుమర్తి సత్యనారాయణ ...పిటీషనరు
అండ్
మలిపెద్ది శ్రీరామ సత్యసుబ్రహ్మణ్యం (డైడ్) వగైరా ...రెస్పాండెంట్లు

టు: ఆర్-3:
అంబటి నవీన్, తండ్రి: శివప్రసాద్, వయస్సు 21 సం॥లు, స్టూడెంట్, డో.నెం. 13-3-20, కస్పాపేట, పెద్దాపురం, పెద్దాపురం మండలం.

ఈ నెంబరు ఇ.పి.లో చనిపోయిన 1వ రెస్పాండెంటు అయిన మలిపెద్ది శ్రీరామ సత్యసుబ్రహ్మణ్యం గార్కి మిమ్ములను వారసులుగా చేర్పించమని కోరుచూ పిటీషనరు పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున మీకు నోటీసు నిమిత్తం **ది.15-02-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు హాజరు అయ్యి తెలియపరచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

సాదె నరసింహారావు
పెద్దాపురం, పిటీషనరు తరుపు అడ్వకేట్,
02-02-23. పెద్దాపురం.

స్వీయ రక్షణ కోర్సులతో మహిళా రక్షణ..

ప్రజాశక్తి - సామర్లకోట


సమావేశంలో మాట్లాడుతున్న సైకాలజిస్టు అంబటి జయ

మహిళల లైంగిక వేధింపుల నిరోధం కొరకు స్వీయ రక్షణ కోర్సు అవసరం అని ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్టు, మహిళల పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్, దేశంలోనే మొదటి సైకిక్ సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు డెవలపర్ అంబటి జయ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సామర్లకోట భీమేశ్వరాలయానికి విచ్చేసిన ఆమె విలేకరులతో మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు, యువతులు, చిన్నారులు, అఘాయిత్యాలు బాగా పెరిగిపోతున్నాయన్నారు. మహిళలు సెల్ఫ్ డిఫెన్స్ మీద దష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై దష్టి పెట్టి చట్టాలు చేస్తోందని, పోలీసు వ్యవస్థ కూడా జాతీయ రహదారుల పక్కన ఎస్ఓఎస్ లు కూడా ఏర్పాటు చేసి, దిశాయాప్ కూడా అందుబాటులో ఉంచిందన్నారు. ఇన్ని చేసినా మహిళలపై, పిల్లలపై, అఘాయిత్యాలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయన్నారు. స్వీయ రక్షణ వలన ఒక అగాయిత్యం జరుగుతున్నప్పుడు తనను తాను రక్షించుకొనే ప్రయత్నాలు చేయడం అంటే అరవడం, కొట్టడం, కేకలు వేయడం, పెనుగులాటడం, పారిపోవడం లాంటివి చేయడం. ఇవన్ని సమయాల్లో రక్షించు కొలేకపోవచ్చాన్నరు. అందుకే మానసిక ఆత్మ రక్షణ శిక్షణ కోర్సులు ఏర్పాటు చేస్తున్నట్టు అంబటి జయ తెలిపారు. ఈ కోర్సుల్లో (సైకిక్ సెల్ఫ్ డిఫెన్స్) ఒక సంఘటన ఎలా ఏర్పడుతున్నది అని ముందుగానే అవగాహన చేసుకుని ముందస్తు ప్రణాళికతో తమను తాము రక్షించుకోవడం చేయాలన్నారు. ప్రతి మహిళ ధైర్యంగా అన్ని సమయాల్లో జాగ్రత్తగా ఆలోచించి, జాగ్రత్తగా ఎలా ప్రయాణించాలి, వాహనంపై వెళ్ళేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, కుటుంబ స్నేహితులతో ఎలా జాగ్రత్తగా ఉండాలనేది నేర్చుకోవాలన్నారు. కాబట్టి ప్రతి మహిళ స్వీయ రక్షణ, సైకిక్ స్వీయ రక్షణ కోర్సు నేర్చు కున్నట్లు అయితే లైంగిక వేధింపులను ఎదుర్కొనవచ్చునని ప్రముఖ సైకాలజిస్టు పర్సనాలిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ట్రైనర్ అంబటి జయ తెలిపారు.

సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సాగర్ మున్సిపల్ హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నందున వెంటనే సమీప హై స్కూల్స్ నుండి అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని పిఠాపురం డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి డి సుభద్ర ఆదేశించారు. గురువారం ఆమె పాత పెద్దాపురం రహదారిలోని సాగర్ మున్సిపల్ హై స్కూల్‌ను సందర్శించి బోధనా అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నందున తాము విద్యాభివృద్ధిలో వెనుక బడుతున్నామని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె స్పందిస్తూ వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తరగతి గదులను,విద్యార్థుల నోటు పుస్తకా లను, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - కాజులూరు

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివద్ధి జరుగుతుందని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రెడ్డి సుబ్రమణ్యం అన్నారు. గురువారం మండలంలోని జగన్నాథగిరిలో వైసిపిని వీడి వనం సత్తిబాబు టీడీపీలో చేరిన సుమారు 50మంది వైసిపి కార్యకర్తలకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగి పోయారన్నారు. రాష్ట్ర అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం దేశం పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వనుం సత్తిబాబు, పైడికొండల స్వామినాయుడు, వెలుగుబంట్ల ధర్మారావు, అమలకంటి సత్తిబాబు, యాళ్ళ చంద్రశేఖర్ (మాజీ యంపిటిసి), గంపల నిర్మల సుబ్బారావు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, రాయుడు లీలాశంకర్, మేడిశెట్టి రవికుమార్, వనుం వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

పసుపల్లిలో రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - అంబాజీపేట


శంకుస్థాపన చేస్తున్నఎంఎల్ఎ చిట్టిబాబు

పసుపల్లిలో దీర్ఘకాలంగా రోడ్లు ఆధునికీకరణకు నోచుకోకపోవడంతో బుధవారం గ్రామంలో జరిగిన గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా స్థానికులు అడ్డుకుని నిరసన తెలిపిన విషయం విదితమే. గురువారం పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు స్పందించి మరమ్మతుల పనులకు భూమి పూజ చేశారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో ఇచ్చిన మాట ప్రకారం మే నెలలో రోడ్డు ఆధునికరిస్తామని ఎంఎల్ఎ హామీ ఇవ్వడంతో గడప..గడపకు కార్యక్రమం యథావిధిగా జరిగింది. రోడ్డు మరమ్మతుల పనులతో ప్రజలు ఎంఎల్ఎ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ ఎన్.నాగరాజు, వైసిపి మండల అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, మాజీ మండల అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు, పేరి శ్రీను, బండారు మల్లి, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పి.గన్నవరం టిడిపి కో-ఆర్డినేటర్ గా గంటి హరీష్

ప్రజాశక్తి - అంబాజీపేట


హరీష్ మాధుర్

పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కో ఆర్డినేటర్‌గా గంటి హరీష్ మాధుర్, కో కన్వీనర్‌గా నామన రాంబాబులను మంగళగిరిలో జరిగిన రివ్యూ మీటింగ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ప్రకటించారు. హరీష్ నాయకత్వంలో పి.గన్నవరం నియోజకవర్గానికి పూర్వవైభవం సంతరించుకుంటుందని అంబాజీపేట ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక వీరభద్ర శర్మ, మామిడికుదురు మండలం టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాసరావు, అంబాజీపేట మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి , పార్లమెంటు అధికార ప్రతినిది డివివి.సత్యనారాయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, గంగుమళ్ల వీరభద్రరావు, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి మట్టపర్తి భారతి గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్, నామన రాంబాబులు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

మహారాజశ్రీ రామచంద్రాపురం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 181/2020

బిట్వీన్:
తేతలి చెల్లాయమ్మ, భర్త: సూరారెడ్డి, డో.నెం. 10-241, మహేంద్రవాడ గ్రామం, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా. ...వాది

మరియు

1) దొంగల విజయలక్ష్మి, భర్త: లేటు భాస్కరరామారావు, డో.నెం. 1-18-031, బ్రహ్మానంద నగర్, మెట్టకూర్, యానం, పాండుచేరి.
2) దొంగల శ్రీధర్, తండ్రి: లేటు భాస్కరరామారావు, డో.నెం. 1-18-031, బ్రహ్మానంద నగర్, మెట్టకూర్, యానం, పాండుచేరి.
3) దొంగల భద్రరావు, తండ్రి: లేటు భాస్కరరామారావు, డో.నెం. 1-18-031, బ్రహ్మానంద నగర్, మెట్టకూర్, యానం, పాండుచేరి.
...ప్రతివాదులు

పై నెంబరు దావా గ్రంధమునకు గాను ప్రతివాదులు హాజరు నిమిత్తం మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు /నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు కోర్టు సమన్లు /నోటీసులు త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 22-02-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయగా గాని లేదా మీ తరుపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోరు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్,
దుప్పలపూడి. సెల్: 96527 36367

మహారాజశ్రీ తణుకు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 242/2022

బిట్వీన్:
శ్రీమతి పురాణపండ పుష్పవతి వగైరా ...వాదులు
V/s
పురాణపండ వెంకట శ్రావణ మంగళ గౌరి పార్వతి పుష్కర బాల కృష్ణ వగైరాలు ...ప్రతివాదులు

డి-2: శ్రీమతి పురాణపండ హేమలత, తండ్రి: వెంకట మురళీ కృష్ణ, C/o. P.V.S.M.G. పార్వతి పుష్కరబాలకృష్ణ, అగ్రహారం వీధి, కాకరపర్రు-534331.

పై నెంబరు దావా వాదులు దావా షెడ్యూల్ దాఖల ఆస్తులలో తమ తమ వాటాలు పంచమనిన్ని మరియు ది.04-02-2016 సం॥రం తేదీ గల శెటిల్మెట్ దస్తావేజు తమ తమ వంతు వాటాల మేరకు చెల్లదనిన్ని తదితర పరిహారముల నిమిత్తం మీపై దావా చేసియున్నారు. అదే దావాలో ఐ.ఎ.నెం. 98/2022 నెంబరును తాత్కాలిక ఇంజెంక్షన్ ఉత్తర్వుల నిమిత్తం పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు దావాలోను మరియు పిటీషనులోను మీకు ఎన్నిసార్లు నోటీసు / సమన్లు పంపిననూ తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. పై దావాలో **ది. 20-02-2023 సం॥రం తేదీన** స్వయంగా గాని **అడ్వకేట్ గారి ద్వారా గాని మీరు హాజరై సదరు దావా గురించి మీకు గల అభ్యంతరములు తెలియచేసుకోవలసిందిగా ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయడమైనది.** అట్లు హాజరు కాని పక్షములో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఎం.బాలాజీ రావు
అడ్వకేట్, తణుకు.
సెల్: 94406 14905